నేడు ఎస్‌పి గ్రీవెన్స్ రద్దు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) వినతుల స్వీకరణ కార్యక్రమం రద్దు చేశామని ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో అత్యవసరమైన విధి నిర్వహణలో పాల్గొన్నామని అన్నారు. ఈ నేపథ్యంలో వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని రద్దు చేశామన్నారు. కాశీబుగ్గ పరిసర ప్రాంత ప్రజలు వ్యయ ప్రయాసలకు లోనై వినతులు అందజేందుకు రావద్దని పేర్కొన్నారు. ఈ నెల 13న వినతుల స్వీకరణ కార్యక్రమం యథావిధిగా ఉంటుందని, ప్రజలు గమనించాలని సూచించారు.

అల్పపీడన ఆందోళన

- బంగాళాఖాతంలో మరో అల్పపీడనం
- జిల్లాకు ఆరెంజ్ అలర్టు జారీ
- జిల్లాలో పలుచోట్ల వర్షాలు
- హిరమండలంలో 50.25 మి.మీ వర్షపాతం నమోదు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

వరుస అల్పపీడనాలు, వాయుగుండం ప్రభావంతో కొద్దిరోజులుగా కురిసిన వర్షాలతో ఇబ్బంది పడిన ప్రజలకు వాతావరణశాఖ మరో అల్పపీడన వార్త చెప్పింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు గురువారం తెలిపింది. దీని ప్రభావంతో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయంటూ హెచ్చరించింది. అల్పపీడనం నేపథ్యంలో జిల్లాకు ఆరెంజ్ అలర్టు జారీ చేసింది. అల్పపీడన సంకేతాలు ఇప్పటికే జిల్లాలో మొదలయ్యాయి. జిల్లాలో పలుచోట్ల గురువారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి.

హిరమండలం మండలం గొట్టాబ్యారేజీ ప్రాంతంలో అత్యధికంగా 50.25 మి.మీ వర్షం పడింది. జి.సిగడాంలో 32.25 మి.మీ వర్షం కురిసింది. కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో 12.75 మి.మీ, నందిగాం మండలం మదనాపురంలో 8 మి.మీ, ఆమదాలవలసలో 6.5 మి.మీ, ఇచ్ఛాపురంలో 5.75 మి.మీ వర్షపాతం నమోదైంది. శ్రీకాకుళం నగరంలో 5.75 మి.మీ, సంతబొమ్మాళిలో రెండు మి.మీ వర్షం కురిసింది. ఇటీవల వరుసగా సంభవించిన అల్పపీడనాల ప్రభావంతో జిల్లాలోని పలు ప్రభుత్వశాఖలకు కొంతమేర నష్టం వాటిల్లింది. వ్యవసాయశాఖకు సంబంధించి 765 ఎకరాల మేర పంటలు దెబ్బతిన్నాయి. నీటిపారుదలశాఖ పరిధిలో రూ.30 లక్షల నష్టం సంభవించింది. విద్యుత్ శాఖకు సంబంధించి స్తంభాలు పడిపోవడంతో రూ.రెండు లక్షల మేర నష్టం వాటిల్లింది. రోడ్లు భవనాల శాఖకు సంబంధించి రెండు చోట కల్వర్టులు దెబ్బతిన్నాయి. ప్రస్తుత బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం జిల్లాపై ఏమేరకు ప్రభావం చూపనుందో అన్న ఆందోళన అందరిలోనూ నెలకొంది. అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురిస్తే ప్రధానంగా వినాయక చవితి వేడుకలపై ప్రభావం చూపనుంది. చవితి వ్యాపారాలు బాగా దెబ్బతినే అవకాశముందని విక్రయదారులు ఆందోళన చెందుతున్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ఉత్తమ ఉపాధ్యాయురాలిను సత్కరిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తదితరులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. వారిని గౌరవించుకోవడం అందరి కర్తవ్యమన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నగరంలోని అంబేద్కర్ కళావేదికలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవ సభను గురువారం నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యేలు గొండు శంకర్, ఎన్.ఈశ్వరరావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే శక్తి గురువులకు మాత్రమే ఉందన్నారు. విద్యతో పాటు విలువలు నేర్పేది, చదవుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచేది గురువులేనన్నారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మాతృ భాషకు ప్రాధాన్యతనిస్తూ ఇతర భాషలపై విద్యార్థులు పట్టు సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. మంచి ఆలోచనలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే కార్యాచరణకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ మట్టితో విగ్రహాన్ని చేసినట్లు పిల్లలకు ఉత్తమ విద్యను అందించి వారు ఉన్నత స్థానానికి చేరుకునేలా తీర్చిదిద్దాలన్నారు. తాము ఈ స్థాయిలో ఉన్నామంటే అందుకు ఉపాధ్యాయులే కారణమన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య అధ్యక్షతన నిర్వహించిన సభలో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 78మందికి శాలువాలు కప్పి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. తొలుత నీరజా సుబ్రమణ్యం బృందం ప్రదర్శించిన నృత్య రూపకాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎంసి కమిషనర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్‌గా పి.వి.విడి ప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆయన ఛాంబరులో బాధ్యతలు చేపట్టారు. ఆయనకు కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ప్రదాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. స్వామివారి సేవల్లో పాల్గొన్న అనంతరం అనివెట్టి మండపంలో శేషవస్త్రాలను కప్పి చిత్రపటాన్ని అందజేశారు.

మాట్లాడుతున్న గోవిందరావు

వరద బాధితుల సహాయనిధికి రూ.41,748 విరాళం

సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

విజయవాడ వరద బాధితుల సహాయ నిధికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యాన రూ.41,748 విరాళాన్ని పార్టీ రాష్ట్ర కేంద్రానికి పంపినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి తెలిపారు. నగరంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వరద బాధితులకు సహాయ నిధికి విరాళాలు ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు.

సిఐటియు రూ.20 వేలు సాయం

విజయవాడ వరద బాధితుల సహాయనిధికి సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యాన రూ.20 వేలు విరాళాన్ని రాష్ట్ర కేంద్రానికి పంపించినట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరారావు ఒక ప్రకటనలో తెలిపారు. వరద బాధితుల సహాయ నిధికి విరాళాలు ఇచ్చిన ప్రజలు, యూనియన్ల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మరిన్ని వార్తల కోసం
epaper.prajasakti.com

మ్యాపును పరిశీలిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

రైల్వే అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

అమృత్ భారత్ స్టేషన్ల పథకంలో భాగంగా జిల్లాలోని శ్రీకాకుళం రోడ్డు (ఆమదాలవలస), పలాస, నౌపడ, ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్లలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. విశాఖపట్నం వాల్తేరు డివిజన్ డిఆర్‌ఎం సౌర ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులతో నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు పనుల పురోగతిపై సమీక్షించారు. జాతీయ రహదారికి సమీపంలో ఉన్న హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్‌ను మల్టీ మోడల్ స్టేషన్‌గా తీర్చిదిద్దాలన్నారు. మిగతా రైల్వేస్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు. లెవల్ క్రాసింగ్ సమస్యలు తీర్చేలా అండర్‌పాసేజ్‌లు నిర్మించాలని, వర్షాకాలంలో వాటిలో నీరు నిల్వ ఉండకుండా వాటిపైన పైకప్పు వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రయాణిస్తున్న పలు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లకు శ్రీకాకుళం రోడ్డు, పలాస రైల్వేస్టేషన్లలో హాల్ట్ కల్పించాలని కోరారు. భువనేశ్వర్-రామేశ్వర్ ఎక్స్‌ప్రెస్‌కు శ్రీకాకుళం రోడ్డులో, యశ్వంతపూర్-హౌరాకు ఇచ్ఛాపురంలో హాల్ట్ కల్పించాలన్నారు. శబరిమలకు యాత్రికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైలు నడపాలని కోరారు. గుణుపూర్-నౌపడ రైల్వే లైన్‌లో ఉన్న పాతపట్నం, టెక్కలి స్టేషన్ అభివృద్ధి పనులపై చొరవ చూపాలన్నారు.

9 నుంచి రైతు సమస్యలపై ఉద్యమం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రైతు, కౌలురైతు సంఘాల నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో రైతులు, కౌలు రైతులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈనెల తొమ్మిదో తేదీ నుంచి దశల వారీ ఉద్యమం చేపడుతున్నట్లు ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రరావు, కె.మోహనరావు, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.రమణ, పి.ప్రసాదరావు తెలిపారు. ఈ ఉద్యమంలో రైతులు, కౌలు రైతులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నగరంలోని రైతుసంఘం కార్యాలయంలో దశలవారీ ఉద్యమాల పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమంలో భాగంగా ఈనెల 9, 10 తేదీల్లో గ్రామ సచివాలయాల్లో వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 17, 18న మండల కార్యాలయాల వద్ద నిరసనలు తెలియజేస్తామన్నారు. రైతులకు పెట్టుబడి సాయం రూ.20వేలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామీనిచ్చారని, ఖరీఫ్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నెరవేర్చలేదని విమర్శించారు. ఆ మొత్తాన్ని వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వంశధార, నారాయణపురం ఆనకట్ట, మడ్డువలస, ఆఫ్‌షోర్ వంటి సాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూములు ఇచ్చిన నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. జీడి పంటకు మద్దతు ధర ప్రకటించి జిఒ విడుదల చేయాలని, తిత్లీ తుపానులో పంటలు కోల్పోయి ఇప్పటికీ నష్టపరిహారం అందని సుమారు ఏడు వేల మంది రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నంబరు 22ను రద్దు చేసి రైతులకు ఉచిత విద్యుత్ అందించాలన్నారు. కౌలు రైతులకు యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రైతు పెట్టుబడి సాయం, ఇన్సూరెన్స్ ఇతర ప్రభుత్వ పథకాలను కౌలు రైతులకు వర్తింపజేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ముమ్మరంగా కిడ్నీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు



ఎమ్మెల్యే అశోక్‌తో మాట్లాడుతున్న వ్యాన్లెక్స్ గీన్

ప్రజాశక్తి - కవిటి

ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ముమ్మరంగా కొనసాగిస్తున్నటు కొలంబియా యూనివర్శిటీ శాస్త్రవేత్త వ్యాన్లెక్స్‌గీన్, జార్జ్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ రీసెర్చర్ గుమ్మడి బాలాజీ తెలిపారు. మండలంలోని బొరివంక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 8 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కవిటి మండలంలో తొలి విడతలో వ్యాధి నిర్ధారణకు సంబంధించి 15 వేలకు పైగా నమూనాలు సేకరించినట్లు తెలిపారు. ప్రస్తుతం పర్యావరణ పరీక్ష చేస్తున్నట్లు చెప్పారు. ఇది ఖర్చుతో కూడుకున్నదని, గతంలో దీనికి సంబంధించి నమూనాలు సేకరించి ఇతర దేశాలకు పంపించే పరిస్థితి ఉండేదని తెలిపారు. ప్రస్తుతం వాన్లెక్స్ గీన్ సహకారంతో దానికి సంబంధించిన పరికరాలు పలాస కిడ్నీ రీసెర్చ్ కేంద్రానికి తీసుకొచ్చినట్లు చెప్పారు. దీని ద్వారా తమ పరిశోధనలు వేగవంతం అయ్యేందుకు అవకాశముందని అభిప్రాయపడ్డారు. ఉద్దానం ప్రాంతంలో 2017 నుంచి పరిశోధనలు చేస్తున్నామని, ఒక వ్యక్తి దగ్గర నాలుగుసార్లు నమూనాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. మరో మూడు, నాలుగు నెలల్లో జన్యుపరమైన టెస్టులు ప్రారంభిస్తామని, తమ పరిశోధనల ఫలితాల ప్రక్రియ పూర్తయ్యేసరికి మరో 18 నుంచి 24 నెలల సమయం పడుతుందన్నారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ వ్యాన్లెక్స్ గీన్‌కు స్థానిక పరిస్థితులు వివరించారు. పదేళ్లుగా స్థానిక పరిస్థితులు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వ్యాన్లెక్స్ గీన్ మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ కోసం కేవలం ఒకే అంశానికే పరిమితమైపోకుండా నాలుగైదు అంశాలపై సాగాలని సూచించారు. ప్రస్తుతం అదే విధంగా పరిశోధనలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ దిలీప్ కుమార్, సత్యనారాయణ, మురళీమోహన్, హెల్త్ వర్కర్లు డాక్టర్ జ్యోతి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు 1302 దరఖాస్తులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతుల కోసం ఇప్పటివరకు 1302 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల అనుమతులు, ముందస్తు చర్యలు, నిమజ్జనం ఏర్పాట్లపై పలాస, టెక్కలి, శ్రీకాకుళం ఆర్‌డిఒలు, డిఎస్‌పిలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టరేట్ నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి పండగను జాగ్రత్తగా నిర్వహించే క్రమంలో మున్సిపల్, మండల స్థాయిలో అనుబంధ శాఖలు, అధికారులతో కమిటీ ఏర్పాటు చేసుకుని క్షేత్రస్థాయిలో తనిఖీలు పూర్తి చేసి, నిబంధనల మేరకు వెంటనే అనుమతులు ఇవ్వాలన్నారు. అధికారులు పేర్కొన్న ప్రాంతాల్లోనే విగ్రహాల నిమజ్జనం చేపట్టాలని, ఉత్సవాల నిర్వాహకులు సహకరించాలని కోరారు.

వైసిపి అనుబంధ విభాగాల్లో పలువురికి చోటు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

వైసిపి అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ప్రకటన విడుదల చేసింది. అందులో జిల్లాకు చెందిన పలువురి నాయకులకు చోటు కల్పించింది. కళింగ కోమటి సామాజిక తరగతి విభాగం అధ్యక్షునిగా అంధవరపు సూరిబాబును నియమించారు. కళింగ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా దుంపల రామారావు (లక్ష్మణరావు)ను, రెడ్డిక విభాగం అధ్యక్షులుగా దుక్క లోకేశ్వరరావును నియమించారు. శ్రీశయన విభాగం అధ్యక్షులుగా శ్రీకాకుళం నగరానికి చెందిన పంకజాక్షణ దేవ్‌కు అవకాశం కల్పించారు.

కళింగ టెంపుల్ సర్క్యూట్ టూరిజంకు ప్రతిపాదనలు

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలోని పర్యాటక కేంద్రాలు, ప్రముఖ ఆలయాలను కలుపుతూ కళింగ టెంపుల్ సర్క్యూట్ టూరిజంను అభివృద్ధి చేయాలని, అందుకు తగ్గ ప్రతిపాదనలతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల ప్రగతిపై సంబంధిత శాఖలతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర పర్యాటక శాఖ ప్రసాదం (తీర్థయాత్ర పునరుజ్జీవనం, స్పిరిచ్యువల్ ఆగ్మెంటేషన్ డ్రైవ్) పథకంలో కళింగ టెంపుల్ సర్క్యూట్ టూరిజం ఎంపికయ్యేలా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారం తీసుకుని కేంద్రం నిధులు రాబట్టేందుకు కృషి చేద్దామన్నారు. తొలి దశలో అరసవల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం వంటి ఆలయాలను కలుపుతూ క్షేత్రాలను అభివృద్ధి చేయాలని చెప్పారు.

గణగళ్లవానిపేటలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్న కాటేజీలు, వాటర్ స్పోర్ట్స్ పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని చెప్పారు. సాగరమాల ప్రాజెక్టులో భాగంగా కళింగపట్నం బీచ్, పిజి పేట మధ్య పాసింజర్ జెట్టీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని వివరాలతో పర్యాటకశాఖ ఎమ్‌డికి ప్రతిపాదనలు వెంటనే పంపాలని ఆదేశించారు. కళింగపట్నం బీచ్‌లో గ్రోయిన్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎపిటిడిసి ఇఇ కె.రమణ, ఎఇఇ పి.మదన్‌మోహన్, డిటిఒ ఎన్.నారాయణరావు, పబ్లిక్ హెల్త్ ఇఇ పి.సుగుణాకరరావు, నీటిపారుదల శాఖ ఎస్ఇ పొన్నాడ సుధాకరరావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బి.ప్రసాద్ పట్నాయక్, శ్రీకూర్మం ఇఒ గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
H.M.O.P. No. 31/2024

Between:
Ambati Vimala ... Petitioner
And:
Ambati Suribabu --Respondent
To,
Ambati Suribabu, S/o. Late Appalaswamy, Age 36 Years, Sea Man, Koviri Peta Village, D.NO. C-97, Polaki Mandal, Srikakulam District. Cell.8897747832

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరుగల దావాలో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 18-09-2024 న ఉదయం: గం॥10-30 ని॥**లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
చింతపల్లి సూర్యానారాయణ
న్యాయవాది,
శ్రీకాకుళం,
సెల్: 9676730547.

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) AT TEKKALI
H.M.O.P 52/2024.

Between:
Manda Lakshmana Rao ...Petitioners
And:
Manda Bhanumathi ...Respondent

To
Manda Bhanumathi, W/o lakshmana Rao, aged 33 years, residing at C/o Challa Yerayya Talitariya Lingalapadu Village, T.L Padi Post, Jalumuru Mandal, Srikakulam District.

పై నెంబరు కేసులో పిటిషనర్ డైవర్స్ పిటిషన్ U/c 13-1(1a) off Hindu marriage act., 1955 క్రింద రెస్పాండెంట్‌పై దాఖలు చేయగా సదరు కేసు తేది **20-9-2024న ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో మీ హాజరు నిమిత్తం వాయిదా** ఉన్నది. మీరు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరై మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు మీ కేసు విచారించి మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

వెలమల అప్పలనాయుడు
న్యాయవాది,
కోటబొమ్మాళి,
శ్రీకాకుళం, సెల్: 9949313836

IN THE HNOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
IA.542/2022 IN O.S.451/2014

Between:- Teki Venugopala Rao ---Petitioner/D.Hr/Plaintiff.
And: **1.Teki Sureedamma & 5 others** ---Respondents/J. Drs/Defendants
To,
R-3. Teki Appala Raju, S/o late Chitti Babu, aged 37 years, Hindu, House hold duties, R/at Door 16-11-17, Fazulbeg peta, Near Papamma tank bund, Gujarathipeta post, Srikakulam district.
R-4. Teki Lakshmana Rao, S/o late Chitti Babu, aged 35 years, Hindu, House hold duties, R/at Door 16-11-17, Fazulbeg peta, Near Papamma tank bund, Gujarathipeta post, Srikakulam district.

నోటీసు

నా క్లైంట్ శ్రీ టికి వేణుగోపాల రావు ఫైనల్ డిక్రీ petitioner గా, పై తెల్పిన కోర్ట్ వారి ఎదుట, పై నెంబర్ ఫైనల్ డిక్రీ petition ను మీ పై, పై చిరునామా లో R3, R4గా, మరి కొందరి పై వేసీ వున్నారు. మీ పై కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారము మీ పై ఎన్ని మార్లు పై చిరునామాకు సమన్లు జారీ చేసిననూ, మీరు ప్రతిస్పందిచ నందున, ఈ ప్రకటన ద్వారా మీరు **తేదీ.10-9-2024 న పై తెల్పిన కోర్ట్ వారి ఎదుట ఉ॥ 10-30 ని॥లకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజర్త్రై, మీ ఆక్షేపణలు తెలియచేయగలరు. లేని యెడల మీ పరోక్షమున petition పరిహారం కాగలదు.

// By Court Order //
నూక శ్రీరామ మూర్తి
అడ్వకేట్,
శ్రీకాకుళం, సెల్:9989616835.

CHANGE OF NAME

I, **P TIRUMALA,** Spouse of Army No. JC-303198N, Rank: SUB, Name: PADI TRINADHU, declare that I have changed my name which was recorded wrong as **P TIRUMALA** as per NOK in service record which I have changed from **P TIRUMALA** to **PADI TIRUMALA** as per Affidavit No.AP780294073W dated 08/04/2024.

CHANGE OF NAME

I, Delliswara Rao Sivala legally Army **No-JC 442117N,** Rank- **Subedar** Name Delliswara Rao Sivala. R/O Pathapatnam vill & Mandalam, Sri kakulam Dist, AP State, Pin 532213. I have changed the name of my daughter **S.Hasini** to **Sivala Hasini** vide my affidavit dated on 19-08-2024 at Srikakulam sworn before notary Ankadala. Venu Gopal Rao.

CHANGE OF NAME

I, S Rajeswari legally spouse of Delliswara Rao Sivala Army No **-JC 442117N,** Rank- **Subedar** Name Delliswara Rao Sivala. R/O Pathapatnam vill & Mandalam, Sri kakulam Dist, AP state, Pin 532213. I have changed my name of **S.Rajeswari** to **Sivala Rajeswari** vide my affidavit dated 19-08-2024 at srikakulam Sworn before notary Ankadala Venu Gopal Rao.

ఘనంగా గురుపూజోత్సవం

ఆమదాలవలస : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

కవిటి : ఎంఇఒను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

పోలాకి : ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

టెక్కలి : పరమేశ్వరరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం : సన్మానిస్తున్న సిఐ చిన్నంనాయుడు

పలాస : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి

ప్రజాశక్తి- ఆమదాలవలస

సమాజంలో ఉపాధ్యాయుడుదే ఉన్నతమైన స్థానమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని శారద కల్యాణమండపంలో గురుపూజోత్సవంలో పాల్గొని ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణకు రాష్ట్రపతిగా గౌరవం కంటే ఒక గురువుగా ఆయనకు దక్కిన గౌరవం ఎనలేనిదని కొనియాడారు. టిడిపి హయాంలోనే అత్యధికంగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసిన ఘనత సిఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. పట్టుమని పది మంది లేకపోయినా పోరాటాలు చేస్తూ వారు అనుకున్నది సాధించడంలో కమ్యూనిస్టులు కృషి ఎనలేనిదన్నారు. వారి నుంచే తాను ప్రశ్నించడం, తిరగబడడం నేర్చుకున్నానన్నారు. హక్కులను కాపాడుకోవడం కోసం పోరాటాలు చేయడం ఎంత ముఖ్యమో ఇతరుల హక్కుల కాపాడడం కూడా అంతే ముఖ్యమన్నారు. అనంతరం పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన టి.వి.రమణమ్మ, రమామణి, జామి నాగరాజుకు సన్మానం చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, చంద్రశేఖర్, నూక రాజు, బొడ్డేపల్లి మోహనరావు, మండల విద్యాశాఖ అధికారులు జి.రాజేంద్రప్రసాద్, టింగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: మండలంలోని చిగురువలస ప్రభుత్వ పాఠశాలలో టిడిపి నాయకులు బాన్న సూరిబాబు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహంతో పాటు మండల కేంద్రంలో ఎంఆర్‌సి వద్ద కళింగాంధ్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాలను ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆవిష్కరించారు. కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయ శ్రీ బ్లడ్‌బ్యాంక్ సాకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు, టిడిపి నాయకులు ఎండ రామారావు, పల్లి రాము, శివాల సూర్యనారాయణ, కిల్లి సిద్ధార్థ, పల్లి సురేష్, తాడేల రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కవిటి: సమస్త ప్రపంచానికి గురువే మార్గదర్శిని, గురువుని మించిన నిఘంటువు మరొకటి లేదని ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు బొరివంక ఎస్ఎస్ కళ్యాణ మండపంలో ఉపాధ్యాయులను సన్మానించారు. ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ ఎంఇఒ ధనుంజయ మజ్జిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించి ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టత, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చరిత్రను విద్యార్థులకు వివరించారు.

పోలాకి : మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, సర్పంచ్ మజ్జి రమణమ్మ, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఎం.వెంకట అప్పలనాయుడు, యుటిఎఫ్ నాయకులు ఉమాభాస్కర్, ధర్మారావు, మల్లేశ్వరరావు, దిలీప్, ఎంఇఒలు లింగరాజు, శ్రీనివాస్‌నాయిక్ పాల్గొన్నారు.

లావేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయులు కరుణాసాగర్ పదవ తరగతిలో అత్యదిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు మూడు సైకిళ్లను ఎమ్మెల్యే చేతులుమీదగా అందజేశారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, మాజీ ఎఎంసి చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, ఎంఇఒలు లండ ఈశ్వరరావు, మురళీకృష్ణ, తహశీల్దార్ వై.జోగారావు, ఎంపిడిఒ కె.సురేష్ కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనువాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో సర్వేపల్లి చిత్రపటానికి గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు పూల మాలవేసి నివాళ్లర్పించారు. సర్వేపల్లి జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఎస్.రాజేష్ ప్రథమ, టి.రమణమూర్తి ద్వితీయ, ఎస్.సుజాత తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు గ్రంథాలయం తరుపున బహుమతులు అందజేశారు. సహాయకులు టి.వీరభద్రుడు ఉన్నారు.

ఎచ్చెర్ల: మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో డాక్టర్ . సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సంస్థ సభ్యులు ఉపాధ్యాయులను దుశ్శాలువలు కప్పి, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు టేకి ఆచారి, ఉన్నత పాఠశాల హెచ్ఎం హరికృష్ణ, ఉపాధ్యాయులు, మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ విశ్వవిద్యాలయంలో

రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. సర్వేపల్లి చిత్రపటానికి డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిజిడి బాలాజీ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లో బోధనా సిబ్బంది ఆధ్వర్యంలో జెమ్స్, కమల ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో యునివర్సిటీ అధికారులు, ఎఒ ముని రామకృష్ణ, డీన్ అకడెమిక్స్ మోహన కృష్ణ చౌదరి, ఆర్‌జియుకెటి డాక్టర్ అరుణ బాలాజీ, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ రవి, వైద్య బృందం, ఇఎన్‌టి నిపుణులు డా.రామకృష్ణారావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డా.శాంతిలత, జనరల్ సర్జరీ నిపుణులు డా.సతీష్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మందస : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న ఉపాధ్యాయులు

పొన్నాడలో...

పొన్నాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం అమ్మాజీ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, బాబురావు, శ్రీనివాసరావు, అప్పలస్వామి, సుశీల, విష్ణు, సతీష్, విమల, రమాదేవి, లక్ష్మి, శ్రీనివాస్‌లను దుశ్శాలువతో సత్కరించారు.

శ్రీకాకుళం అర్బన్: గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తల స్మృతివనంలో సర్వేపల్లి జయంతి నిర్వహించారు. విగ్రహదాతలు డాక్టర్ బాడాన దేవభూషణతో పాటు విద్యావేత్తలు సురంగి మోహనరావు, పైడి హరనాధరావు, నిక్కు అప్పన్న, నిష్టల నరసింహమూర్తి సర్వేపల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో నటుకుల మోహన్, నక్క శంకరరావు, పొన్నాడ రవికుమార్, టెక్కం రాంగోపాల్, జామి భీమశంకర్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్కూల్‌లో

స్థానిక బ్యాంకర్స్ కాలనీలో గల విశాఖ స్కూల్‌లో గురు పూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా.మధుసూదన్, హెచ్ఎం పి.రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరంలోని చైతన్య సహకార జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ, ఫ్రెషర్స్ డే వేడుకలు హెచ్ఎం డాక్టర్. జామి భీమశంకర్ ఆధ్వర్యాన ఇందిరా విజ్ఞాన్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జబర్దస్త్ వివేక్ పాల్గొని సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరావు, వి.టి.నాయుడు, సంపత్ కుమార్, పి.కిరణ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

నగరంలోని ఆదివారంపేట ఎంసిఇ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకొని రాంబాయి, బి.శైలజ, వై.సుజాతలను దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో గంజి ఆర్ ఎజ్రా, హెచ్ఎం బి.రాంబాయి, పాఠశాల సిబ్బంది వై.అన్నపూర్ణ, రాజ్యలక్ష్మి, అనంతమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

పలాస : జనజాగృతి సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్షులు డాక్టర్ కుమార్ నాయక్ లయన్స్ క్లబ్ ఆవరణలో ఉత్తమ ఉపాధ్యాయులు ఎస్.సత్యనారాయణ, ఆర్.దుర్యోధన, ఎం.గణపతి, టి.వై.రెడ్డిను సన్మానించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బి.కాళిదాసు, కోశాధికారి బత్తిని బాలకృష్ణ వర్మ, లయన్స్‌క్లబ్ జెడ్‌సి రోనంకి హేమాచలం, అధ్యక్షులు హెచ్.వై.దొర, టి.మాధవరావు, ఎన్.అప్పారావు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన ఐదుగురు విశ్రాంత ఉపాధ్యాయులను, 10 మంది వివిధ స్కూళ్లలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులను సత్కరించారు. ఒక్కక్కరికీ రూ.వెయ్యి చొప్పున నగదు,, పెన్, మెరిట్ ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో శారద, రాజేష్, అధ్యక్షులు హెచ్.వై.దొర, సెక్రటరీ తమ్మినాన మాధవరావు, ట్రెజరర్ నెమలిపురి అప్పారావు, జెడ్‌సి, రోనంకి హేమాచలం, డాక్టర్ టి.కృష్ణమూర్తి, డాక్టర్ కుమార్ నాయక్, వీరఘట్టం వెంకటరావు పాల్గొన్నారు.

పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి, అధ్యాపకులు మధు తదితరులు పాల్గొన్నారు.

మందస : మండలంలోని హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో రాధాకృష్ణ విగ్రహానికి ప్రధానోపాధ్యాయులు జి.ఉమారాజ్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలాగే భైరిసారింగపురంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాధాకృష్ణ విగ్రహాన్ని ఎంఇఒ వాయిలపల్లి తిరుమలరావు, టిడి కృష్ణమూర్తి, టిడిపి మండల అధ్యక్షులు భావన దుర్యోధన, డొంకూరు తిరుపతి, మూడిమింది నవీన్, లబ్బ రుద్రయ్యలు ఆవిష్కరించారు. అలాగే కొత్తపల్లి పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందిగాం: నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్, పెద్దతామరాపల్లి పాఠశాల వద్ద కె.గున్నయ్య, బి.శంకర్, వి.కుమారి, వనతిలు రాధాకృష్ణ విగ్రహాలకు, స్థానిక గ్రంథాలయ అధికారి ఎస్.ఉదయ్‌కిరణ్ రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, మాజీ ఎంపిపి ఎర్ర చక్రవర్తి, ప్రధానోపాధ్యాయులు హరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు తమిరె ఫాల్గుణరావు, మండల జెసిఎస్ కన్వీనర్ జడ్యాడ జయరాం పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఉపాధ్యాయుల దినోత్సవంలో సిఐ చిన్నంనాయుడు, ఎంఇఒ అప్పారావు పాల్గొన్నారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానించారు. అలాగే స్వర్ణభారతి, శాంతి నికేతన్, జ్ఞానభారతి విద్యా సంస్థల్లో, వి.కె.పేటలోని చిన్ని కిడ్స్ స్కూల్, ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తులసీదాస్‌రెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, జోహార్ ఖాన్, ప్రభుత్వ డిగ్రీకళాశాల రాబిన్ కుమార్ పాడి, పూడి సుష్మ పాల్గొన్నారు.

నౌపడ : సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కోత చైతన్య ఆధ్వర్యాన రాధాకృష్ణ, జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. పెద్దకేసినాయుడుపేటలో హెచ్ఎం గిరిబాబు, ఉపాధ్యాయులు మోహనరావు ఆద్వర్యాన ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.

కొత్తూరు : ఎంపిడిఒ కార్యాలయం, కర్లెమ్మ, పారాపురం, కొత్తూరు ఉన్నత పాఠవాలల్లో రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీవరప్రసాద్, సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాస్‌నాయుడు, ఎంఇఒలు గోవిందరావు, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు పాల్గొన్నారు.

టెక్కలి : స్థానిక అమ్మఒడిలో రాధాకృష్ణ చిత్రపటానికి కరస్పాండెంట్ బరాటం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మూల తాతయ్య, ఎంఆర్‌సి వద్ద ఉన్న రాధాకృష్ణ విగ్రహానికి ఎంఇఒలు దల్లి తులసీరావురెడ్డి, దాసుపురం చిన్నారావులు, స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి బి.రూపావతిలు రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు హనుమంతు శివానంద్, ఎన్.సురేష్‌కుమార్‌లను, విశ్రాంత ఉపాధ్యాయులను టెక్కలి డివిజన్ ఉప విద్యాశాఖాకారి పి.విలియం, ఎంఇఒలు సన్మానించారు.

అలాగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పేడాడ విద్యాసంస్థల అధినేత డాక్టర్ పేడాడ పరమేశ్వరరావును ఉపాధ్యాయులు, విద్యార్థులు దుశ్శాలు కప్పిం సన్మానించారు. కార్యక్రమంలో పి.బి.దేవి, బియిడి కళాశాల ప్రిన్సిపాల్ వానపల్లి భోగస్వామి, ప్రణవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.రుక్మాంగదరావు, శ్రీవిద్యా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామపాత్రుని రామారావు, ప్రణవి దూరవిద్యా విభాగం ఇన్‌ఛార్జి రాయి సునీల్‌కుమార్, పేడాడ సుర్యనారాయణ, ఎం.అప్పన్న, దీర్ఘాసి వెంకటరావు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : మాట్లాడుతున్న రామకృష్ణ

సోంపేట : మండలంలోని కొర్లాం బాలకృష్ణ జూనియర్ కళాశాలలో మనో వికాస నిపుణుడు రామ్ బుడ్డి గణపతి, ప్రిన్సిపాల్ డి.లక్ష్మణరావు ఆధ్వర్యానఉపాధ్యాయులను సత్కరించారు.

మెళియాపుట్టి : స్థానిక కమలా కళ్యాణ మండపంలో ఉపాధ్యాయులను ఎంపిపి రాణా ఈశ్వరమ్మ, మాజీ ఎంపిపి ఎస్.మోహనరావులు సన్మానించారు. ముందుగా రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎంఇఒలు ఎస్.దేవేందరరావు, ఎం.పద్మనాభరావు, తహశీల్దార్ ఎన్.హనుమంతరావు, టిడిపి మండల అధ్యక్షులు భాస్కర్ గౌడ, సలాన శ్రావణ్‌కుమార్, రేఖాన వాసు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో రాధాకృష్ణ చిత్రపటానికి చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం అధ్యాపకులకు సన్మానించారు. వివిధ అంశాల్లో పరిశోధనలు చేసిన అధ్యాపకులకు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఆరెడ్డీ డీన్ డాక్టర్ డి.శ్రీరాములు పాల్గొన్నారు.

పాతపట్నం : పాతపట్నం, హిరమండలం మండలాల్లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు.

మండలంలోని తెంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ సందపు సుదర్శనరావు తన సొంత డబ్బులతో రాధాకృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చదువులు విశ్వనాథం, చైర్మన్ కాకర్ల నాగేశ్వరరావు, సర్పంచ్ బెనియ వెంకటరమణ పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకుని మండలం కిష్టప్పపేటలో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న 5వేల మంది ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే గొండు శంకర్ సత్కరించారు. వారికి శాలువ కప్పి మెమోంటో, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. నగరంలోని గొంటి వీధిలో ఉన్న ఠాగూర్ పబ్లిక్ స్కూట్‌లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని ఉపాధ్యాయ వృత్తికి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు వేరుకాదని గురువు ఎక్కడైనా గురువేనని గుర్తు చేశారు. వారిని సత్కరించుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. తన ఉన్నతికి కారణమైన గురువులను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

వంతెన నిర్మించాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

'పూర్వం నుంచి ఇక్కడే ఉంటున్నాం... బయటకు రాలేం... మాకు వంతెన ఒక్కటే సమస్య.. అది నిర్మించి ఇవ్వంచాలని' మండలంలోని పూడిలంక ప్రజలు కోరారు. పలాస ఆర్‌డిఒ పూడిలంక ఉప్పుటేరుపై ఉన్న కాలిబాట రహదారిని గురువారం పరిశీలించిన వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్‌డిఒ స్పందించి వంతెన పనులు ఎందుకు నిలిచింది, ఎంత ఖర్చు ఆవుతుందని పిఆర్ ఇఇ ఎస్.రామకృష్ణ, డిఇఇ జి.రవిబాబులను అడిగి తెలుసుకున్నారు. 450 మీటర్ల పొడవున రూ.3.90 కోట్లతో రెండు శ్లాబ్ కల్వర్టులను నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఇంజినీరింగ్ అధికారులు ఆర్‌డిఒకు వివరించారు. ఈ సందర్భంగా జనసేన నియోజవకర్గ ఇన్‌ఛార్జి వి.దుర్గారావు. దువ్వాడ వంశీకృష్ణ చౌదరి, సర్పంచ్ బత్తిన ప్రసాద్, కీలు సరస్వతి కలిసి వినతిపత్రం అందజేశారు. చిన్నారులు చదువుకోవాలన్నా, నిత్యవసర వస్తువులు తీసుకురావాలన్నా ప్రస్తుతం పడవ ప్రయాణమే దిక్కని, చాలా ఏళ్లుగా వంతెన కోసం ఎదురు చూస్తున్నామని, వంతెన పూర్తియ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు.

వర్షితకు అభినందనలు

అభినందిస్తున్న ఎమ్మెల్యే శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అనకాపల్లి కేంద్రంగా ఇటీవల జరిగిన రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లా మహిళలు పతకాలు సాధించారు. ఆడవరం గ్రామానికి చెందిన గుజ్జల వర్షిత సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో మూడు బంగారు పతకాలు సాధించింది. 64 కేజీల కేటగిరిలో స్నాచ్ -80 క్లీన్, జెర్క్ -106, 186 కేటగిరిల్లో స్వర్ణ పతకాలు దక్కించుకుంది. బెస్టలిఫ్టర్ అవార్డు దక్కించుకుంది. బూరవల్లికి చెందిన దుబ్బ హేమశ్రీ సీనియర్ విభాగంలో గోల్డ్ మెడల్, జూనియర్ భాగంలో సిల్వర్ మెడల్స్ సాధించింది. స్నాచ్ -75 క్లీన్, జెర్క్ -93 పోటీల్లో పతకాలను సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే గొండు శంకర్ అభినందించారు.

అందుబాటులోకి 'టి కేర్'

ప్రజాశక్తి- శ్రీకాకుళం

టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) కస్టమర్లకు టి కేర్‌ను పరిచయం చేసిందని టికెఎం ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. పెద్దపాడు టోయోటా షోరూంలో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రీసేల్స్ నుంచి ఆఫ్టర్ సేల్స్ వరకు ప్రతిదానిని కవర్ చేస్తూ టి కేర్ ఈ ఆఫర్‌లను ఏకీకృత బ్రాండ్‌తో అనుసంధానిస్తుందన్నారు. టి డెలివరీలో ట్రక్కుల ద్వారా కొత్త కార్ డెలివరీ, టి గ్లాస్ ద్వారా సమగ్రమైన కార్ డిటైలింగ్ సేవలు, టి వెబ్ పేరుతో టొయోటా వాహనాలను కొనుగోలు చేయడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్, టి అసిస్ట్ ద్వారా ఐదేళ్ల పాటు 24/7 రోడ్‌సైడ్ సహాయాన్ని అందించడం, టి సెక్యూర్‌తో రెండేళ్ల అదనపు వారంటీ అందిస్తుందన్నారు. అలాగే టి స్మైల్‌తో తక్కువ ఖర్చుతో కూడిన ప్రీ పెయిడ్ మెయింటెనెన్స్ ప్యాకేజీ, టి సాథ్ సర్వీస్ పార్ట్స్ సకాలంలో అందజేసి కస్టమర్‌కు చేరువయ్యేలా, టి చాయిస్ విలువైన కస్టమర్‌కు బహుళ సేవా భాగాల ఎంపిక, టి ఇన్స్యూర్ట్ ఉపయోగించిన కార్ల విక్రయం సమయంలో, యూజ్డ్ కార్ల ఫైనాన్సింగ్, టి స్పర్ష్ ద్వారా గ్రామీణ ప్రాంతాలపై దృష్టి, టి సెర్వ్‌తో మల్టీబ్రాండ్ కార్ సర్వీస్ నెట్‌వర్క్ వంటివి ఈ కొత్త కార్యక్రమంపై టొయోటా కిర్లోస్కర్ మోటర్ చేపడుతుందని చెప్పారు.

బకాయిలు చెల్లించాలి

విఒఎల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి

మాట్లాడుతున్న మహాలక్ష్మి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విఒఎలకు ఆరు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని, అక్రమ తొలగింపులు, వేధింపులు ఆపాలని విఒఎల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లు మహాలక్ష్మి డిమాండ్ చేశారు. నగరంలోని ఇందిరానగర్ కాలనీలో గల సిఐటియు కార్యాలయంలో గురువారం జిల్లా కమిటీ సమావేశంలో ఆమె హాజరై మాట్లాడారు. విఒఎలకు 2024 మార్చి నుంచి వేతన బకాయిలు చెల్లించక పోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. దీనికితోడు రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విఒఎల అక్రమ తొలగింపులు, వేధింపులకు గురవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల నుంచి తొలగి పోవాలని వత్తిడి చేస్తున్నారని, అధికారులు, స్థానిక రాజకీయ నాయకులతో కలిసి నిబంధనలకు విరుద్ధంగా విఒఎలను అక్రమంగా తొలగిస్తున్నా రని అటువంటి అధికారులపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. గ్రామ సమాఖ్య జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించడం, ఎజెండా తీర్మానం లేకుండా కొత్త మినిట్స్ బుక్స్‌లో మండల అధికారులే తీర్మానం రాసి గ్రామ సంఘం లీడర్లను, మండల సమాఖ్యకు పిలిచి విషయం చెప్పకుండా సంతకాలు చేయించి పాతవారిని తొలగిస్తున్నార న్నారు. అనైతిక, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మెర్జ్ ఆపాలని, లోకో యాప్ నిర్వహణకు అవసరమైన 5జి మొబైల్‌ను ఇవ్వాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే దశల వారీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు.సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు డి.జోగారావు, జి.యర్రయ్య, డి.జయంతి, అన్నపూర్ణ, శ్రీను పాల్గొన్నారు.

క్రమశిక్షణ లోపిస్తే చర్యలు

ఎమ్మెల్యే కూన రవికుమార్

రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రభుత్వ ఉద్యోగులు పూర్తి జవాబు దారీతనంతో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని మోనింగివారి వీధి - 1, 2వ వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. తనిఖీలో భాగంగా ఉద్యోగుల గైర్హాజరు, రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం పనివేళలు, సేవల వివరాలు ప్రజలకు తెలిసేలా బహిరంగంగా బోర్డులను ప్రదర్శించాలన్నారు. భోజన విరామ సమయంలో కూడా కార్యాలయం లోనే అందుబాటులో ఉండాలన్నారు. విధులకు హాజరైన తరువాత విధి నిర్వహణలో బయటకు వెళ్లి, వచ్చినపుడు వివరాలను విధిగా మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. హాజరు రికార్డులో ఒకరికి బదులు ఇంకొకరు సంతకాలు చేసినట్లు రుజువైతే విధుల నుంచి తొలగింపునకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. క్రమశిక్షణ, అంకిత భావంతో ప్రజలతో గౌరవంగా మెలగాలన్నారు. ఇకపై నియోజకవర్గంలో ఏ పర్యటన, పరిశీలనకు వచ్చినా సచివాలయాలు తనిఖీ చేస్తానని, ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడాలని సూచించారు. ఈ తనిఖీలో ఇన్‌ఛార్జి కమిషనరు బి.శృజన, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ల నిలిపివేతపై నిరసన


మాట్లాడుతున్న సర్పంచ్, వైస్ ఎంపిపి

ప్రజాశక్తి- కవిటి

అవసరమైతే మీ చేతుల మీదుగా టిడిపి కండువాలు వేసేయండి.. కానీ పేదల పింఛన్లు మాత్రం ఆపొద్దంటూ మండలంలోని బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్.సి.నారాయణస్వామి, వైస్ ఎంపిపి కర్రి గోపయ్య ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డిని కోరారు. పంచాయతీలో పింఛన్ల నిలిపివేతపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కడియాల పద్మ అధ్యక్షతన గురువారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి కండువాలు తీసుకెళ్లి తమకు కండువాలు కప్పి తమ పంచాయతీలో నిలిపివేసిన ఒంటరి మహిళల పింఛన్లు అందించాలని కోరారు. గత రెండు నెలలుగా ఎంపిడిఒని వివరణ కోరితే కూటమి నాయకులను కలిస్తే ఈ సమస్య ఉండదని తమతో చెప్పారని, ఇది ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. భర్త నుంచి విడిపోయి ఉంటున్న ఇద్దరు ఒంటరి మహిళల పింఛన్లు నిలిపివేసి, జిల్లా అధికారులకు మాత్రం డోర్ లాక్ వల్ల పింఛన్లు అందించలేదని తెలియజేయడం సరికాదని అన్నారు. తమకు న్యాయం చేసే వరకు ఇక్కడే ఉంటామని పోడియం వద్ద బైఠాయించారు. ఎంపిడిఒ ఇస్తూ ప్రభుత్వం ఇచ్చే ఆదేశాలు తప్పకుండా పాటిస్తామని అన్నారు. బొరివంక ఎంపిటిసి దుద్ది సతీష్ మాట్లాడుతూ డయాలసిస్ చేసుకుంటూ నెలలు గడుస్తున్నా డయాలసిస్ పింఛన్లు మంజూరు కావడం లేదని, దీంతో డయాలసిస్ రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు.

మాణిక్యపురం ఉపసర్పంచ్ దేవరాజ్ సాహూ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి గతంలో ఎప్పుడూ స్థానిక పంచాయతీ పరిధిలోనే పనులు గుర్తింపు జరిగేదని, కానీ, ఇప్పుడు ఎంపిడిఒ కార్యాలయంలో నుంచి పనులు గుర్తించేసి ఆయా పంచాయతీలకు పంపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బెలగాం ఎంపిటిసి ప్రతినిధి సంతోష్ పట్నాయక్ మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వంలో ఎంతవరకు ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కల్పించారని, కనీస సమాచారం లేకుండానే అన్నీ చక్కబెట్టేశారని సమాధానమిచ్చారు. దీనిపై ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్ మాట్లాడుతూ అధికారాలు మారుతుంటాయి.. అధికారులు మారుతుంటారు ప్రజలు మాత్రం శాశ్వతంగా ఉంటారని, రాజకీయాలు పక్కన పెట్టి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, వైస్ ఎంపిపి పూడి నేతాజీ పాల్గొన్నారు.

సన్మానిస్తున్న ఎంఇఒ చిన్నవాడు

సూరిబాబుకు 'ఉద్యోగరత్న' పురస్కారం

నౌపడ: సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రెడ్డి సూరిబాబు ఉద్యోగరత్న పురస్కారానికి ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని సందర్భంగా ఎంఆర్‌సిలో ఎంఇఒ చిన్నవాడు గురువారం జ్ఞాపికను బహుకరించి దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజానికి, విద్యాభివృద్ధికి చేసిన సేవలకు ఉద్యోగరత్న పురస్కారం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్నేహ'హస్తం'

కవిటి: 'ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగిన వారంతా సమాజ సేవలో ఒకటయ్యారు' హెల్పింగ్ హేండ్స్ పేరుతో నియోజకవర్గ వ్యాప్తంగా ఎవరు ఆపద అంటూ వచ్చినా ఆదుకుంటూ ముందుకు సాగుతున్నారు. అయితే తమ సంస్థలో ఒకడైన తిప్పనపుట్టుగకు చెందిన పవన్ తల్లి ఇటీవల మృతి చెందారు. దీంతో పవన్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే అని తెలిసిన సంస్థ సభ్యులు తోటి మిత్రునికి చేయందించేందుకు ముందుకొచ్చారు. అనుకున్నదే తడవుగా స్థానిక టిడిపి నాయకుడు బెందాళం విజయకృష్ణ చేతుల మీదుగా గురువారం పవన్‌కు రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందిస్తున్న విజయకృష్ణ

ఆర్థికసాయం అందజేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కేన్సర్ రోగికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

గార మండలం బలరాంపురానికి చెందిన కొమ్మూరు శివ కేన్సర్ సోకి అస్వస్థతకు గురయ్యాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయనకు ఈ వ్యాధి సోకడంతో ఉపాధి కోల్పోయి మందుల కోసం డబ్బులు లేక అవస్థలు పడుతున్నాడని తెలుసుకుని సహృదయ ఫౌండేషన్ బిందు తనవంతుగా రూ.10 వేలు ఆర్థికసాయం కలెక్టర్ సప్నిల్ దినకర్ పుండ్కర్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో సాగర జ్యోతి ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సిఇఒ రెడ్డి ఆనంద్, అరుణోదయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు జి.అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఎమ్మెల్యే గౌతు శిరీష

మందస : విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే గౌతు శిరీష సూచించారు. మండలంలోని రాధాకృష్ణపురం బాలికల గురుకుల పాఠశాలలో బాపట్ల జిల్లా గోరంట్ల దాసయ్య శేషారత్నం జ్ఞాపకార్థం తన కుమారుడు వాసుబాబు ఆర్థిక సహాయంతో బోధన సామగ్రి, సైన్స్ ప్రయోగశాల పరికరాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు గురువుల పాత్ర మొదటిగా కీలకమన్నారు విద్యార్థి దశ నుంచి ప్రతిఒక్కరూ క్రమశిక్షణ స్వభావంతో మెలగాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అశోక్

10 నుంచి 'పొలం పిలుస్తోంది'

కవిటి: వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 10 నుంచి ప్రతినెలా మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే బెందాళం అశోక్ తెలిపారు. ఈ మేరకు గురువారం రామయ్యపుట్టుగలోని తన క్యాంపు కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎఒ నరసింహమూర్తి, రైతులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న చిట్టిరాజు

పారిశుధ్య నిర్వహణపై దృష్టి

మెళియాపుట్టి: మండలంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని పారిశుధ్య మండల స్పెషల్ ఆఫీసర్ జి.వి.చిట్టిరాజు ఆదేశించారు. మండలంలోని కోసమాల, వసుంధర, గోపీనాథపురం, పెద్దపద్మాపురం గ్రామాల్లో చేపడుతున్న పారిశుధ్య పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొదటి ప్రాధాన్యతగా పనిచేయాలన్నారు. వర్షాలు ఎక్కువగా కురవనున్నాయని, గ్రామాల్లో చెత్తాచెదారులు లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. డ్రైయినేజీల్లో మురుగునీటిని తొలగించి శుభ్రం చేయించాలన్నారు. చెత్తా చెదారాలను చెత్త సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.చంద్రకుమారి, ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి తిరుపతి పట్నాయక్, పంచాయతీరాజ్ ఎఇ ఆనందరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సింధువాడలో పారిశుధ్య పనులు

సరుబుజ్జిలి: మండలంలోని సింధువాడ పంచాయతీలో గురువారం వైస్ ఎంపిపి గోవింద్ వెంకట శివానందమూర్తి, సర్పంచ్ కామేశ్వరి ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించారు. సింధువాడ, వీరమల్లిపేట గ్రామాల్లో కాలువల్లో పూడికతీతలు, వీధి రహదారులు శుభ్రం చేయడంతో పాటు రహదారులకు ఇరువైపుల ఉన్న ముళ్లపొదలను తొలగించారు. అనంతరం తొలగించిన పూడికలను జెసిబి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా దూర ప్రాంతానికి తరలించారు. కార్యక్రమంలో కార్యదర్శి బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఒకు షోకాజ్ నోటీసు

ఎచ్చెర్ల: స్థానిక ఎమ్మెల్యే నడికుటి ఈశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపిడిఒ రమాదేవికి జిల్లా పరిషత్ సిఇఒ డి.వెంకటరావు గురువారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఇటీవల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటున్నట్టు తెలిసినా ఆమె పాల్గొనకుండా ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యం వహించారని ఈ విషయంపై షోకాజ్ జారీ చేసినట్టు పేర్కొన్నారు.

స్నాన ఘట్టం ప్రారంభం

సోంపేట : పట్టణ శివార్లలోని నిమ్మాసిని అమ్మవారి ఆలయం పక్కన రెల్ల చంద్రయ్య జ్ఞాపకార్థం అతడి కుమారులు నారాయణ, కామేష్‌లు శ్మశాన స్నాన ఘట్టాన్ని నిర్మించారు. దీనిని ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ మంత్రి గౌత శివాజీలు గురువారం ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఉపయో గం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో పట్టణ శ్రీశయన సంఘ నాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న అశోక్, శివాజీ

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

వినాయక చవితికి మట్టి విగ్రహాలు వినియోగంతో పర్యావరణ పరిరక్షణకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. కాశీబుగ్గ బంకేశ్వరి ఆలయం వద్ద అయ్యప్పస్వామి పూజారి, రామానంద స్వామి ఆధ్వర్యాన గురువారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి హానికలిగించే చర్యలను ప్రతి మతం వ్యతిరేకిస్తుందన్నారు. పండగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతనూ తీసుకోవాల్సిన తరుణమిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో వద్ద బాబూరావు, లోడగల కామేశ్వరరావు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, గాలి కృష్ణారావు, దువ్వాడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పాతపట్నం : వాసవి కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్య సంఘం తెంబూరు ఆధ్వర్యాన మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నందన శ్రీను, సెక్రెటరీ కోట్ని తేజేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఎం.బుజ్జి, ట్రెజరరీ తరుణ్‌కుమార్, చంద్రమౌళి పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : ప్రతిఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలని సిక్కోలు పక్కా లోకల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత రాయితీ శ్రీనివాసరావు అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాత బస్టాండ్ వద్ద 300 మట్టి వినాయక ప్రతిమలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జై భీమ్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పర్యావరణానికి మేలు చేసే మట్టి విగ్రహాలను ప్రతిఒక్కరు పూజించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజించడం వలన వాటి నుంచి వచ్చే రసాయనాలు నీటిలో కలవడంతో జలచరాలకు తీవ్ర ఇబ్బందులు కలుపుతాయన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పలాస : మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిరీష

టెక్కలి రూరల్ : మాట్లాడుతున్న డిఎల్‌పిఒ రమణ

రోడ్డుపై చెత్త వేస్తే చర్యలు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని డిఎల్‌పిఒ ఐ.వి.రమణ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో పట్టణంలోని షాపు యజమానులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెక్కలి ప్లాస్టిక్ రహిత పట్నంగా తీర్చిదిద్దాలని చెత్త బయట వేయకుండా ఉండాలని సూచించారు. చెత్తను ఆరు బయట వేయకుండా పారిశుధ్య కార్మికులు వచ్చేటప్పుడు వాళ్లకి ఇవ్వాలని సూచించారు. పట్నంలో విశ్వజ్వరాలు ప్రబలకుండ పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలన్నారు. అవసరమైన చోట ఉపాధి హామీ ద్వారా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చింతాడ లక్ష్మీబాయి, ఎపిఒ బగాది ప్రసాదరావు, కార్యదర్శి కె.వి.వి.జగన్నాథరావు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై దృష్టి

మండలంలో ప్రతి పంచాయతీలనూ పారిశుధ్య పనులు చేపట్టాలని ఎంపిడిఒ చింతాడ లక్ష్మీబాయి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ వీధుల్లో కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు కురుస్తున్న కారణంగా వాటర్ ట్యాంకులు శుభ్రం చేయించాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లతో తడి, పొడి చెత్తలను వేర్వేరుగా చెత్త సేకరణ కేంద్రాలకి తరలించి సంపదని సృష్టించాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మల్లేశ్వరరావు, కార్యదర్శులు కె.వివి.జగన్నాథరావు, పేడాడ సోమేశ్వరరావు, రామ్‌కుమార్, ఎం.సింహాచలం కె.చంద్రరరావు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: రోడ్లపై ఎవరైనా చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని బోరుభద్రలో వ్యాపారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఇష్టానుసారంగా రోడ్లపై చెత్త, చెదారం వేయడంతో పారిశుధ్యం లోపించిందన్నారు. దీనివల్ల అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రేమలీల, ఇఒపిఆర్‌డి గోపాలరావు, సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, కుమయ్యలు పాల్గొన్నారు.

సోంపేట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ పి.వెంకటరమణ పారిశుధ్య నిర్వహణపై సమీక్షించారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులతో అవగాహన చేపట్టారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పి ఆర్ వన్ యాప్‌లో ఫొటోల అప్‌లోడింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కమల్ వికాస్, ఇఒపిఆర్‌డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అప్పయ్యదొర అందరివాడు

మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి- పలాస

మాజీ ఎంపీ, ఎమ్మెల్యే హనుమంతు అప్పయ్యదొర అందరివాడని, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. కాశీబుగ్గలో దివంగత అప్పయ్యదొర వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకతీతంగా గౌరవించే సంస్కృతి తమదని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వజ్జ బాబూరావు, హనుమంతు మురళి, లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు బడ్డ నాగరాజు, దువ్వాడ హేమబాబు చౌదరి, గొళ్ల చంద్రరావు, డొక్కరి శంకర్ పాల్గొన్నారు.

నందిగాం : స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలోని అప్పయ్యదొర విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, మాజీ ఎంపిపి ఎర్ర చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫాల్గుణరావు, మండల జెసిఎస్ కన్వీనర్ జడ్యాడ జయరాం, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పలాస : అప్పయ్య దొర ఆశయాలు కొనసాగించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు అన్నారు. దొర మార్గ్‌లోని అప్పయ్యదొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, హనుమంతు వెంకట్రావు దొర, న్యాయవాది ఒడిశ బాలకృష్ణ పాల్గొన్నారు.

అప్పయ్యదొర విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

వజ్రపుకొత్తూరు: మండలంలోని అక్కుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న 33/11కెవి ఫీడర్‌పైకు వ్యాపించిన చెట్లు కొమ్మలను తొలిగింపు పనులు చేపట్టనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని పలాస డివిజన్ విద్యుత్‌శాఖ ఇఇ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని వంకులూరు, అక్కుపల్లి, భైపల్లి, గరుడబద్ర, మోట్టూరు, చీపురపల్లి, రాజాం, బాతుపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగ దారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సోంపేట : సోంపేట 33/11 కెవి, లెవెన్ కెవి బారువ సబ్‌స్టేషన్ల పరిధిలో శుక్రవారం జంగిల్ క్లియరెన్స్ చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని విద్యుత్‌శాఖ ఇఇ యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ఫీడర్ల పరిధిలో ఉన్న పరస్పరం, లక్కవరం, జింకిభద్ర, బెంకిలి గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాతపట్నం పాతపట్నం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని పాతపట్నం, బూరగాం, కాగువాడ, కొరసవాడ, బోరుబద్ర, గురండి, బగదల, గోపాలపురం, సీతారంపల్లి, చంగుడి, సరాలి, తిడ్డిమి, రంకిని, సూర్యనారాయణపురం, దాసుపురం గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

మందస: మండలంలోని హరిపురం 33/11 పరిధిలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతులల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. హరిపురం టౌన్, మకరజోల, అంబుగాం, బహాడపల్లి, రట్టి, బేతలాపురం, లోహరిబాంద గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

పొందూరు: మండలంలోని లోలుగు 11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతులు కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్‌శాఖ ఇఇ ఎస్.బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో రాపాక, వి.ఆర్.గూడెం, కోటిపల్లి, కృష్ణాపురం పంచాయతీల్లో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

చెక్కును అందజేస్తున్నట్టు ఎంపీ కలిశెట్టి

సిఎం సహాయనిధికి సాయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విజయవాడ వరద ముంపు బాధితులకు తనవంతుగా రూ.పదివేల ఆర్థికసాయాన్ని అదపాక గ్రామ రైతు కిలారి రామకృష్ణ, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ద్వారా, అలాగే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న చిరుకూరు వెంకటరావు రూ.5 వేల చెక్కును కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు గురువారం అందజేశారు.

వర్తక సంఘ అధ్యక్షునిగా దొరబాబు

సరుబుజ్జిలి: మండల కేంద్రంలో ఉన్న వర్తకులు గురువారం సమావేశమై వర్తక సంఘం అధ్యక్షుడిని ఎన్నుకొన్నారు. ఈ సమావేశంలో వర్తక సంఘ అధ్యక్షునిగా ఎండ దొరబాబును, ఉపాధ్యక్షుడుగా అదపాక రామస్వామి, కార్యదర్శిగా పాతిన రామారావు, సంయుక్త కార్యదర్శిగా గుడ్ల శ్రీనివాసరావు, అగతముడి కిరణ్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో వర్తకుల షాపుల నుంచి ఎటువంటి వ్యర్థాలు రహదారులపై పడేయకుండా గ్రామ పంచాయతీకి అన్ని విధాలుగా సహకరిస్తామని అధ్యక్షులు దొరబాబు తెలిపారు.

అంగన్వాడీలో పోషణ మహోత్సవం

ఎచ్చెర్ల: ఎచ్చెర్ల -2 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించినట్టు సిడిపిఒ డోల పాపినాయుడు తెలిపారు. బాలింతలకు, చిన్నారులకు, గర్భిణీలకు అందిస్తున్న వివిధ పోషకాహార పదార్థాలను ప్రదర్శన చేశారు. సూక్ష్మ స్థూల పోషకాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, సూపర్‌వైజర్ శరణ్య, కృష్ణవేణి, మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్త శారదా కుమారి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

నరసన్నపేట: స్థానిక విజయం జూనియర్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ బోర జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి చదువుపై శ్రద్ధ వహిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని సూచించారు అనంతరం ప్రథమ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన చిట్టి శ్వేతకు బహుమతిని అందజేశారు. డీన్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ నరసింహమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆక్రమణల ఫిర్యాదుపై అధికారుల విచారణ

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు రెవెన్యూ పరిధిలోని రాపాక కూడలి వద్ద 332 సర్వే నెంబర్‌లో ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు కలెక్టర్ గ్రీవెన్స్‌లో రాపాకకు చెందిన కొంచాడ సూరీడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో గురువారం రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి విచారణ జరిపారు. 332 సర్వే నెంబర్‌లో 2006లో రాపాకకు చెందిన సంచాన పాపమ్మ, సంచాన నీలమ్మ, సంచాన భవానీలకు 40 సెంట్లు చొప్పున డిపట్టా భూమి ఇచ్చినట్లు పట్టాదారులు రెవెన్యూ, సర్వే అధికారులకు పట్టా, పాస్‌పుస్తకాలను చూపించారు. ఆక్రమణలు జరగలేదని, సాగుకు అనుకూలంగా పొలాన్ని రూపుదిద్దుకుంటున్నామని పట్టాదారులు తెలిపారు. ఆధారాలను పరిశీలించిన అధికారులు డిపట్టా భూముల్లో అక్రమంగా నిర్మాణాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విచారణపై నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు విఆర్‌ఒ రేవతిరావు, సర్వేయర్ తెలిపారు.

పట్టాదారులతో మాట్లాడుతున్న రెవెన్యూ, సర్వే అధికారులు

పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

పశువులకు టీకాలు

ఆమదాలవలస: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశువైద్యశాఖ ఎడి ఆనందరావు అన్నారు. గురువారం పురపాలక సంఘ పరిధిలోని 23వ వార్డు లక్ష్ముడుపేట, మండలంలోని కొర్లకోట, చీమలవలస గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువుల నోరు, కాలిగిట్టల మధ్య పుండ్లు రావడం, 104 జ్వరం రావడం గాలికుంటు వ్యాధి లక్షణాలని తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో పాల దిగుబడి తగ్గిపోతుందన్నారు. అన్ని వయసుల పశువులకు, నాలుగు నెలల దూడల వయసు నుంచి ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ప్రాంతీయ పశువైద్య కేంద్రం సిబ్బంది స్వాతి, ఉమ పాల్గొన్నారు.

క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు

టెక్కలి: మండలంలోని చాకిపల్లికి చెందిన తాటిపొలమ్మ యువజన సేవా సంఘం ఆధ్వర్యాన ఇటీవల మండలస్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఇందులో 11 ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి బహుమతిని సీతాపురం, రెండో బహుమతి రావివలస జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. విజేతలు రూ.3 వేలు, రూ.2 వేలు నగదు, మెమోంటోలను హెచ్‌ఎం ఎం.అనురాధ గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒలు దల్లి తులసీరావురెడ్డి, దాసుపురం చిన్నారావు, యుటిఎఫ్ సహాధ్యక్షులు కురమాన దాలయ్య, ఉపాధ్యాయులు పొట్నూరు జగదీష్, నారాయణరావు, పి.చిన్నారావు బాడాన నారాయణ రావు, సుధారాణి పాల్గొన్నారు.

బహుమతిని అందుకుంటున్న సీతాపురం విద్యార్థులు

తీర ప్రాంత రక్షణకు 'సాగర్ కవచ్'

వజ్రపుకొత్తూరు: తీర ప్రాంత భద్రతకు ఏటా సాగర్ కవచ్ నిర్వహిస్తున్నామని, దీంతో తీర ప్రాంతం గస్తీపై సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నామని మెరైన్ పోలీస్ అడిషినల్ ఎస్‌పి మధుసూదనరావు అన్నారు. సాగర్ కవచ్ నిర్వహిస్తున్న సందర్భంగా మండలంలో బెండిగేటు జంక్షన్ వద్ద సిఐ డి.రాము ఆధ్వర్యాన గురువారం వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తీరం వెంబడి గుర్తు తెలియని వ్యక్తుల సంచారం, వాహనాల వినియోగాన్ని పరిశీలించాలన్నారు.

పత్రాలను పరిశీలిస్తున్న మధుసూదనరావు

'104'లో నాగుపాము

ప్రజాశక్తి - సంతబొమ్మాళి

104 వాహనం సంతబొమ్మాళి నుంచి మేఘవరానికి వెళ్తుంది. మేఘవరం పంచాయతీ బంజీర్ తోట వద్దకు వచ్చేసరికి డ్రైవర్ అద్దం దగ్గర నాగు పాము కనిపించింది. వెంటనే భయాందోళన చెందిన వాహనాన్ని నిలుపుదల చేసి బయటకు వెళ్లిపోయాడు. అనంతరం నాగు పాము ఇంజిన్‌లో నుంచి కిందకు వెళ్లిపోయింది. స్థానికుల సహాయంతో కర్రతో కొట్టి చంపేశారు.

గొప్పిలిలో పారిశుధ్య పనులు

మెళియాపుట్టి : మండలంలోని గొప్పిలిలో పారిశుధ్య పనులను గురువారం చేపట్టారు. కాలువలను శుభ్రం చేస్తూ... చెత్తను తొలగించారు. బోర్ వెల్స్, వీధుల్లో, కూడళ్ల వద్ద ఉన్న చెత్తా చెదాలను తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు. అనంతరం బ్లీచింగ్ చేశారు. ఈ పనులను సర్పంచ్ పల్లి జయసుధ యోగి, ఉపాధి హామీ ఇసి ఆదినారాయణ, టిఎ నాయుడు పరిశీలించారు.

పనులను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

పాఠశాల రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

మండలంలోని రావివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ బురదమయంగా మారడంతో గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యాన క్రషర్ మెటీరియల్ వేసి మరమ్మతు పనులు చేపట్టారు. జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి అనపాన జనార్ధన్‌రెడ్డి, మెట్ట అవినాష్ ఆధ్వర్యాన పాఠశాల ఆవరణలో ప్రొక్లెయినర్ సహాయంతో మరమ్మతులు చేపట్టారు. పాఠశాల ఆవరణలో బురద సమస్య తీరడంతో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

మున్సిపాలిటీ మేనేజర్‌గా రవిబాబు

పలాస : పలాస-కాశీబుగ్గ పురపాలక కార్యాలయంలో రెండేళ్లుగా ఖాళీగా ఉన్న మేనేజర్‌గా పూడి రవిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

కషాయాలను పరిశీలిస్తున్న డిపిఎం రేవతి

ప్రకృతి వ్యవసాయ క్షేత్రం సందర్శన

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని నిమ్మ తొర్లాడలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని డిపిఎం రేవతి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ వరిసాగు ఏ గ్రేడ్ మోడల్స్‌ను సందర్శించి సిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేపేనపేట యూనిట్ పరిధిలోని రైతులు ప్రకృతి సేద్యం పద్ధతుల్లో పంటలను పండించడానికి చాలా ఆసక్తితో ఉన్నారన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తయారు చేసిన కషాయాల తయారీలో పాల్గొని పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గోవిందరెడ్డి, సూర్యానారాయణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సూర శ్రీను

గురుకులం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరానికి సమీపాన గల పెద్దపాడు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అభివృద్ధికి, మౌళిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని సామాజికవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మార్పు జ్యోతి ఆధ్వర్యాన గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్.రంగమణి, పీడీ ఎస్.పుష్పవేణి, అధ్యాపకులు వై.ప్రభావతి, లావణ్య, విజయశ్రీ, మౌళీశ్వరమ్మ పాల్గొన్నారు.

ముకుందాపురంలో 'పొలంబడి'

మెళియాపుట్టి: వరి పంటలో మేలైన యాజమాన్య పద్ధతిలతో ఖర్చు తక్కువతో నాణ్యమైన, అధిక దిగుబడి వస్తుందని పలాస వ్యవసాయశాఖ సహాయ సంచాకులు ఎల్.వి.మధుబాబు అన్నారు. మండల ఎఒ దానకర్ణుడు ఆధ్వర్యాన మండలంలోని ముకుందాపురంలో గురువారం పొలంబడి నిర్వహించారు. ముందుగా రైతులతో కలిసి పొలం పరిసరాల పరిశీలించారు. మిత్ర, శత్రు పురుగులు గుర్తించి, వాటి నిష్పత్తిని కనుగొని రైతులకు అవగాహన కల్పించారు. అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగు మందులు వాడరాదని, సేంద్రీయ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఝాన్సీ, నరేంద్ర, నారాయణరావు పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు

నరసన్నపేట : విద్యార్థులకు నైపుణ్యతతోనే ఉపాధి అవకాశాలు పొందవచ్చని పద్మావతి విద్యా సంస్థల డైరెక్టర్ సిహెచ్.దుర్గాప్రసాద్ అన్నారు. స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే సందడిగా సాగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేర్చుకున్న జ్ఞానం పది మందికీ ఉపయోగపడుతూ సమాజహితం కావాలన్నారు. సాంకేతికంగా ప్రపంచం మారుతోందని, రేపటి రోజుల్లో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయని అన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం యువత పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మాకెన సతీష్, ప్రిన్సిపాల్ ఇ.ఎం.నాయుడు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకగా సాగాయి.